క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల పరిశీలన



తంగళ్లపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అఖిల్ మహాజన్

తంగళ్లపల్లి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సోమవారం ఎస్పీ అఖిల్ మహాజన్ సందర్శించారు. ఈ సందర్భంగా తంగళ్లపల్లి, నేరెళ్ల, జిల్లెల్ల, ఇందిరమ్మకాలనీ గ్రామాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. బందోబస్తులో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్పీతోపాటు ఎస్సై దాస సుధాకర్, తదితరులున్నారు.

ఎల్లారెడ్డిపేట: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం ఎల్లారెడ్డిపేట మండలం రాచర్లగొల్లపల్లి, వెంకటాపూర్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ ఉన్నారు.

రుద్రంగి: మండలంలో ఆయా పోలింగ్ కేంద్రాలను ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. రుద్రంగి, మానాల, దేగవత్ తండా, బడితండా గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సరళిని తెలుసుకున్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేట, లింగన్నపేటలోని పోలింగ్ కేంద్రాలను ఎస్పీ అఖిల్ మహాజన్ సోమవారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట ఎస్సై రామ్మోహన్ ఉన్నారు.

పోలింగ్ విజయవంతంపై హర్షం



వేములవాడ: పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపు కోసం కష్టపడ్డ నియోజకవర్గంలోని హోదాలో ఉన్న నాయకులకు, కార్యకర్తలకు ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన అనంతరం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించి బూత్ లెవెల్ ఏజెంట్ల నుంచి పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. పార్టీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఓటర్లను చైతన్య పరిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దేశంలో బీజేపీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించినట్లు పేర్కొన్నారు.

ఓటింగ్ సరళిపై చర్చ

వేములవాడరూరల్: గ్రామాల్లో జరిగిన ఓటింగ్ సరళిపై ప్రధాన పార్టీల అభ్యర్థులు చర్చించుకుంటున్నారు. గ్రామాల్లో ఉన్న ఓటర్లు, పోలైన ఓట్లపై అభ్యర్థుల వారీగా అంచనాలతో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయనే దానిపై ప్రధానంగా చర్చలు ప్రారంభమయ్యాయి. గ్రామాల్లో తమ సమీప అభ్యర్థి కంటే తమ పార్టీ అభ్యర్థికే ఎక్కువ ఓట్లు వస్తాయని ఇప్పుడే ఒకరికొకరు అంచనాలను వేస్తున్నారు.

వృద్ధుడి ఓటు గల్లంతు



బుచ్చి నర్సయ్య

తంగళ్లపల్లి: మండలంలోని మండెపల్లికి చెందిన వృద్ధుడు గణప బుచ్చినర్సయ్య (79) ఓటు గల్లంతైంది. సోమవారం ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌కు రాగా ఓటరు జాబితాలో తన పేరు లేదని ఎన్నికల సిబ్బంది తెలపడంతో నివ్వెరపోయాడు. తొలిసారి తన ఓటుహక్కు వినియోగించుకోలేకపోయానని నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.

వృద్ధులకు సహాయ సహకారం

చందుర్తి: ఓ వైపు ఎన్నికల్లో విధులు నిర్వహిస్తూ మరోవైపు నడిచేందుకు ఇబ్బంది పడుతున్న వృద్ధులకు పోలింగ్‌కేంద్రాల్లో వారికి పోలీసులు సహాయ సహకారాలు అందించారు. పలు గ్రామాల్లో పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలకు ఓటుహక్కును వినియోగించుకునేందుకు వచ్చిన వృద్ధులను వీల్ చైర్‌ల్లో కేంద్రాలకు తీసుకెళ్లారు. అనతరం వారిని ఆటోల్లో ఎక్కించి వారిని ఇళ్లకు పంపించారు.

ఎల్లారెడ్డిపేట: పలు గ్రామాల్లో కేంద్రాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్దకు ఓటర్లు రాగానే వారికి పోలింగ్ బూత్, అక్కడికి వెళ్లేందుకు సహాయక బృందాలు చర్యలు తీసుకున్నారు. ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, వలంటీర్లు ఓటర్లు ఓటుహక్కు సద్వినియోగం చేసుకునేలా సహాయపడ్డారు. వికలాంగులను పోలింగ్ బూత్ వద్దకు తీసుకెళ్లి అనంతరం వాహనాల్లో ఎక్కించారు.

వైద్య శిబిరాలు ఏర్పాటు

వీర్నపల్లి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని 16 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓటు వేసేందుకు వచ్చిన వారు ఎవరైనా అస్వస్థతకు గురైతే వారికి వెంటనే వైద్య చికిత్స అందించేందుకు పోలింగ్ కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ఇబ్బందులు లేకుండా వైద్యసిబ్బంది సేవలందించారు.



వేములవాడఅర్బన్: తిప్పాపూర్‌లో ఓటు వేసేందుకు బారులుతీరిన ఓటర్లు



కోనరావుపేట: కనగర్తిలో ఓటేసినట్లు సిరా గుర్తు చూపుతున్న గ్రామస్తులు



గంభీరావుపేట: గజసింగవరంలో ఓటుహక్కు వినియోగించుకున్న టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు

ప్రశాంతంగా పోలింగ్

సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల పరిధిలో సోమవారం నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయమే ఓటు వేసేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులుతీరారు. ప్రత్యేకంగా కేటాయించిన వీల్‌చైర్లలో వృద్ధులను పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది తీసుకువచ్చారు. కేంద్ర బలగాలతో పాటు పోలీస్ బృందాలు పోలింగ్ కేంద్రాల వద్ద పకడ్బందీ చర్యలు చేపట్టారు. పోలింగ్ కేంద్రాలను అధికారులు పరిశీలించారు. కొత్తగా ఓటుహక్కు వినియోగించుకున్న యువతీ యువకులు ఆనందం వ్యక్తంచేశారు. అక్కడక్కడా చెదురుముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.



ముస్తాబాద్: తొలిసారి ఓటు వేసిన అక్కాచెలెళ్లు



ముస్తాబాద్: పోతుగల్‌లో ఓటుహక్కు వినియోగించుకునేందుకు బారులుతీరిన మహిళా ఓటర్లు



వేములవాడరూరల్: హన్మాజిపేటలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో బారులు



చందుర్తి: మూడపల్లిలో చంటి పాపతో ఓటుహక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రానికి వచ్చిన మహిళ



వీర్నపల్లి: వృద్ధుడిని పోలింగ్ కేంద్రానికి తీసుకొస్తున్న పోలీస్ సిబ్బంది



గంభీరావుపేట: ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్తున్న 93 ఏళ్ల వృద్ధురాలు



ఎల్లారెడ్డిపేటలో ఓటేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు



చందుర్తి: నర్సింగాపూర్‌లో ఓటు వేసిన ఎంపీపీ లావణ్య దంపతులు



ముస్తాబాద్: నామాపూర్‌లో కేకే మహేందర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు



బోయినపల్లి: విలాసాగర్‌లో బారులుతీరిన ఓటర్లు



రుద్రంగి: ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఓటర్లు



వేములవాడరూరల్: నూకలమర్రిలో తొలిసారి ఓటువేసిన యువతులు



తంగళ్లపల్లిలో ..

సీబీఎస్ఈ 'పది' ఫలితాల్లో ప్రతిభ



ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు సోమవారం వెలువడిన పదో తరగతి సీబీఎస్ఈ ఫలితాల్లో ప్రతిభచూపారు. 71 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వందశాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో సముద్ర, నందిని' ఏ 'గ్రేడ్ సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రామరాజు రామారావు తెలిపారు. ఎన్నడూ లేనివిధంగా సీబీ ఎస్ఈలో వందశాతం ఉత్తీర్ణత సాధించడం ఆనదంగా ఉందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను రీజినల్ కో ఆర్డినేటర్ వెంకన్న, ఉపకార్యదర్శి, ఉన్నతాధికారులు, ప్రిన్సిపాల్ అభినంధించారు.

ఓటుకు నోట్లు పంపిణీ

- సిరిసిల్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి మహేందర్‌రెడ్డి

ముస్తాబాద్(సిరిసిల్ల): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తన ఉనికిని, రాజకీయ భవిష్యత్‌ను కాపాడుకునేందుకు ఎంపీ ఎన్నికల్లో ఊరూరా డబ్బులు పంపిణీ చేశారని సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. తన స్వగ్రామం ముస్తాబాద్ మండలం నామాపూర్‌లో ఓటుహక్కు వినియోగించుకున్న అనంతరం మాట్లాడారు. ఈ ఎన్నికల్లో తమ అభ్యర్థి ఓడిపోతాడనే భయంతో కేటీఆర్ తన రాజకీయ భవిష్యత్‌ను కాపాడుకునేందుకు డబ్బులు పంపిణీ చేశారన్నారు. సిరిసిల్లలో బీఆర్ఎస్ నాయకులు డబ్బు పంచుతూ పోలీసులకు దొరికిపోయారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మార్పును కోరుకుని కాంగ్రెస్‌ను గెలిపించుకున్నారని, ఈసారి దేశ ప్రజలు మార్పును కోరుతూ కాంగ్రెస్‌ను గెలిపించబోతున్నారని జోస్యం చెప్పారు.

పోలింగ్ సరళి పరిశీలన



ఎల్లారెడ్డిపేటలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న మహేందర్‌రెడ్డి



బోయినపల్లిలో కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

బందోబస్తు

ఎల్లారెడ్డిపేట కల్లోల పల్లెల్లో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కేంద్ర సాయుధ పోలీసుల పర్యవేక్షణలో సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సై రమాకాంత్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అప్పటి కల్లోల పల్లెలైన వెంకటాపూర్, దుమాల, పోతిరెడ్డిపల్లి, అక్కపల్లి, అల్మాస్‌పూర్, రాజన్నపేట, రాచర్ల గుండారం, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు మోహరించాయి.

బోయినపల్లి: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని కొదురుపాక, బోయినపల్లి, దేశాయిపల్లి గ్రామాల్లో పోలింగ్ జరుగుతున్న తీరును సోమవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో మాట్లాడి పోలింగ్‌శాతం పెరిగేలా చూడాలని కోరారు. ఆయన వెంట నాయకులు తదితరులున్నారు.



నాగారంలో ఓటేసిన విద్యాసాగర్‌రావు, వికాస్‌రావు



రుద్రంగిలో ఓటు వేసిన విప్ ఆది శ్రీనివాస్



రామన్నపేటలో ఓటుహక్కు వినియోగించుకున్న జెడ్పీ చైర్‌పర్సన్ కుటుంబ సభ్యులు

ఓటేసిన ప్రముఖులు

వేములవాడ/కోనరావుపేట/బోయినపల్లి/రుద్రంగి: పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాకు చెందిన పలువురు ప్రముఖుల తమ స్వగ్రామాల్లో ఓటుహక్కు వినియోగించుకున్నారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, ఆయన కుమారుడు చెన్నమనేని వికాస్‌రావు కోనరావుపేట మండలం నాగారంలో, చల్మెడ లక్ష్మీనర్సింహారావు-సునీల దంపతులు, కరీంనగర్ డెయిరీ చైర్మన్ చల్మెడ రాజేశ్వర్‌రావు మల్కపేటలో, జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, కుటుంబసభ్యులు రామన్నపేటలో ఓటేశారు. డీఎస్పీ నాగేంద్రచారి వేములవాడలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్‌కుమార్-రోహిణి దంపతులు కొదురుపాక ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తన స్వగ్రామం రుద్రంగిలో, ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య తన ఓటుహక్కు వినియోగించుకున్నారు.



సతీమణితో కలిసి ఓటు వేసిన ఎంపీ సంతోష్



సిరాగుర్తు చూపుతున్న ప్రతాప రామకృష్ణ సతీమణి కౌన్సిలర్ హిమబిందు



వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి



ఎల్లారెడ్డిపేటలో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన తోట ఆగయ్య

సిద్ధోగం వేడుకలు ప్రారంభం



గంభీరావుపేట: మండలంలోని గోరింటాలలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ (రేణుకామాత) సిద్ధోగం వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. సోమవారం పుట్టకు ధ్వనిపోయుట, బోనాల ఊరేగింపు నిర్వహించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
సిరిసిల్ల జిల్లా:
9951602934, 9010610963
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
సిరిసిల్ల : రఘు - 7331119957
వేములవాడ : నవీన్ - 7997958211
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899